వాడవాడలా జెండా పండుగ

- మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- జెండా ఎగురవేసిన కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఎగిరిన జాతీయ జెండా
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు, జాతీయ నాయకుల వేషధారణలు
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అధికారులు, పాఠశాల యాజమన్యం బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, నాయకులు, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 26

మూసాపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న తాసీల్దార్

దేవరకద్ర రూరల్ : కౌకుంట్ల రైతువేదిక వద్ద జెండాను ఎగరవేస్తున్న అధికారి

పాలమూరు : వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు

హన్వాడ : జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు

మహబూబ్‌నగర్ : విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

మక్తల్ అర్బన్: తాసీల్దార్ కార్యాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ : జాతీయ జెండాను ఎగురవేస్తున జిల్లా జడ్జి పాపిరెడ్డి

జడ్చర్ల: కోర్టు ఆవరణలోజెండాను ఆవిష్కరించిన న్యాయమూర్తి పద్మ

నవాబ్‌పేట : ఊరంచుతండాలో జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ సోనిబాయ్

మహ్మదాబాద్: తాసీల్దార్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ యేసయ్య

గండీడ్: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కోయిలకొండలో జెండాను ఎగురవేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్ : స్టేడియంలో గణతంత్ర దినోత్సవంలో డీవైఎస్‌వో శ్రీనివాస్

బాలానగర్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మిడ్జిల్ : తాసీల్దార్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న తాసీల్దార్ రాజునాయక్

జడ్చర్ల టౌన్ : విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న స్మార్ట్ వండర్స్ పాఠశాల సిబ్బంది

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జడ్చర్ల : క్యాంప్ కార్యాలయం వద్ద జెండా సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 26 : జడ్చర్ల నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో, గణతంత్ర వేడుకలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకొన్నారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బాదేపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎన్‌సీసీలో జాతీయ, రాష్ట్ర స్థాయి విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, ఎంఈవో మంజులాదేవి, విద్యార్థులు, నాయకులు ఉన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జనవరి 26 : మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయం వద్ద తాసీల్దార్ శ్రీనివాసులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయుకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ జెండా కట్ట వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ కొండ విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకద్ర : క్యాంప్ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు

జెండాను ఎగురేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్ , జనవరి 26 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ కోసం క్లిష్ట పరిస్థితిలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మ న్ వెంకటయ్య, ఎంపీపీ సుధాశ్రీ, మాజీ చైర్మన్లు రాజేశ్వర్‌గౌడ్, గంజి వెంకన్న, రాజేశ్వర్, కృష్ణమోహన్, ఆంజనేయులు, గోపాల్ యాదవ్, రాములు, రవికిషన్, నరేందర్, కరుణాకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు శివరాజ్,సు దీప్‌రెడ్డి, జావేద్ పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 26: క్రీడలతో ఆరోగ్యం లభిస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రీమియర్ కప్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు.

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, నాయకులు బాలు, ఇమ్రాన్, నయీమ్, క్రాంతి కుమార్, మన్సూర్‌అలీ, వీరేశ్, రాజేందర్ క్రీడకారులు, తదితరులు పాల్గొన్నారు.

గొలుసు కట్టు కాల్వ పనులు పరిశీలన

దేవరకద్ర, జనవరి 26 : మండలంలోని గద్దెగూడెం, వెంకటాయ్యపల్లి, దేవరకద్ర తదతర గ్రామాలకు వెళ్లే గొలుసుకట్టు చెరువులకు సంబంధించి కాల్వలను శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోయిల్‌ప్రాజెక్టు నుంచి బ్యాక్ వాటర్ ద్వారా 20 గ్రామాలకు సాగునీరు అందించేందుకు చేపడుతున్న గ్రావిటీ కెనాల్ కాల్వ పనులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఇరిగేషన్ అధికారి సీఈ రమణారెడ్డితో కలిసి పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న కాల్వ పనులను తర్వగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ చక్రధర్, ఈఈ ప్రతాప్‌సింగ్, నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజి ల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రామాంజనేయులు ఉన్నారు.

నవాబ్ పేట ఎంపీడీవో బదిలీ

నవాబ్‌పేట, జనవరి 26: నవాబ్‌పేట ఎంపీడీఓ శ్రీలత బదిలీ అయ్యారు. నవాబ్‌పేట ఎంపీడీవోగా ఆమె సుమారుగా నాలుగేండ్లు ఇక్కడ పనిచేశారు. ఇక్కడి నుంచి బదిలీపై ఫారెన్ సర్వీస్ కింద తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ(స్పోర్ట్స్ అథారిటీ) కి బదిలీ అయ్యారు. గురువారం ఎంపీడీఓ శ్రీలత రిలీవ్ అయ్యారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జీ ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను శ్రీమతి కెతావత్ పెంటమ్మ భర్త శ్రీ కెతావత్ లింబ్యా నాయక్, వయస్సు 70 సం॥లు, వృత్తి: వ్యవసాయము, నివాసము ఇంటి నెం.5-41, మెట్టుగడ్డ తాండ గ్రామము, చౌదూర్ పోస్ట్, నవాబుపేట్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైన ఆక్షేపణలు గాని అరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మాకు స్వయింటు ముందుకు సాగుతారు.

Schedule of the property:
All that the house No.1-1v ad-measuring 200.62 Sq.Yds with mud roof of 852 Sq.Fts situated at Mettugadda Thanda H/o Chowdur Grama Kantham, Nawabpet Mandal, Mahabubnagar Dist.,
Boundaries: East: K. Heerya agriculture land, **West:** G.P. Road, **North:** G.P. Road, **South:** K. Heerya House.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

HOUSE FOR SALE
★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

జిల్లా అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి

జాజాపూర్ జాతీయజెండా ఎగురవేస్తున్న హెచ్.ఎం


భూత్పూర్ : ఎంపీడీవో కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 26 : జిల్లా అభివృద్ధికి అందరి సహకారం ఉండాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్ కోరారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 13,86,853 మంది ప్రయాణికులు పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులు ద్వారా ఉచిత ప్రయాణాన్ని చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షలకు పెంచారన్నారు. అంతకుముందు కలెక్టర్ పోలీసు గౌవర వందనాన్ని స్వీకరించారు. పరేడ్ కమాండర్ ఆర్ఐ నాగేశ్ ఆధ్వర్యంలో సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు వకీల్ భీమయ్య, సుఖాదాదేవిని శాలువా, పూలమాలతో కలెక్టర్, ఎస్పీ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సత్కరించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వైస్‌చైర్మన్ యాదయ్య, వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అదనపు కలెక్టర్ శివేంద ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, జనవరి 26 : పేట జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ జాతీయజెండాను ఎగురవేశారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు విజయ్‌సాగర్ జాతీయజెండాను ఎగురవేశారు. డీపీఆర్‌వో కార్యాలయంలో డీపీఆర్‌వో రషీద్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్, జెడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ వనజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఈవో శైలజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాకోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్‌రఫీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యక్రమంలో నిర్వహించిన గణతంత్ర వేడుకకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 26 : మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో సర్పంచ్ విజయలక్ష్మి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆవిష్కరించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, తిరుపతి, దత్తాత్రేయ, శంకర్ నాయక్ ఉన్నారు.

అంజన్న ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కోయిలకొండ, జనవరి 26 : మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆదిఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీఆదిఆంజనేయస్వామి దేవాలయంలో ఎంపీ సీఎం రమేశ్ నిధులు రూ.20లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళా, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య ఎంపీటీసీలు రోజా, ఆంజనేయులు నాయకులు రవీందర్, విద్యాసాగర్, నరేందర్, రవి, శేఖర్, నర్సింహులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదాం

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, జనవరి 26: జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదామని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కేంద్రంలో పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఇతర స్థానిక సంస్థల సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ సుదర్శన్‌కుమార్

పాలమూరు, జనవరి 26: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని స్ఫూర్తి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జుట్ల సుదర్శన్‌కుమార్ అన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో సాఫ్ట్‌బాల్ పోటీల్లో కళాశాల విద్యార్థి స్వప్న పాలమూరు జట్టు తరపున ఆటల్లో రాణించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆ విద్యార్థినిని శాలువాతో సన్మానించారు.

అభివృద్ధి లక్ష్యాలు పూర్తి చేయాలి

కోయిలకొండ, జనవరి 26: గ్రామాభివృద్ధి లక్ష్యాలను పూర్తి చేసేందుకు నిబద్ధతతో పని చేయాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇబ్రహీంనగర్, ఖాజీపూర్, తిరుమలంపల్లిలో నాలుగేండ్లు పూర్తి చేసుకొన్న పంచాయతీ కార్యదర్శుల పనితీరును గ్రామాల్లో పరిశీలించారు. అక్కడి అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

నర్వ, జనవరి26: మండల కేంద్రంలోని స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన విండో కార్యాలయం ఆవరణలో రైతుల నుంచి కందులను కొనుగోలు చేశారు.

మక్తల్‌లో..

మక్తల్ అర్బన్, జనవరి 26: క్రికెట్ బ్యాట్ పట్టి గ్రౌండ్‌లో చాలా రోజుల తర్వాత కంట్రీ క్లబ్ ప్రెండ్లీ మ్యాచ్‌లో తోటి సహచరులతో కలిసి క్రికెట్ ఆడటం చాలా సంతోషంగా ఉంది అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని మైదానంలో కంట్రీ క్లబ్ పాతం తరం ఆటగాళ్ళు రెండు జట్లుగా విడిపోయి ప్రెండ్లీ మ్యాచ్ ఆడారు. కొడుకు అచ్యుత్‌రామ్‌తో కలిసి ఎమ్మెల్యే క్రికెట్ ఆడటం అభిమానులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కంట్రీ క్లబ్ జనరల్ సెక్రటరీ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యంమత్తులో ప్రభుత్వ ఉద్యోగి

మహ్మదాబాద్, జనవరి 26: మండలంలోని నంచర్లలో ప్రభుత్వ పశువైద్య ఉద్యోగి అసిస్టెంట్ లైవ్ స్టాక్ అధికారి జనార్దన్ మద్యంమత్తులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. శుక్రవారం మద్యంతాగి వచ్చిన ఆయనను గమనించిన గ్రామస్తులు, మద్యంతాగి జెండాను ఎగరేయడం చట్టవిరుద్ధమని, అడ్డుకుని అక్కడే పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగితో జాతీయ జెండాను ఆవిష్కరింప జేశారు. అనంతరం ఈ విషయంపై జిల్లా పశువైద్యాధికారులకు ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు. నిత్యం మద్యంతాగి విధులకు హాజరవుతారని, పశువైద్యశాలకు వచ్చిన వారిని విసిగిస్తారని తెలిపారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఉన్నతాధికారులను కోరారు.

విద్యార్థికి ఘన సన్మానం

మూసాపేట(అడ్డాకుల), జనవరి 26 : రాష్ట్ర స్థాయి 600 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని చంద్రకళను శుక్రవారం ఘనంగా సన్మానించి, ఆర్థిక సాయం అందజేశారు. అడ్డాకుల మండలం పోన్నకల్ గ్రామానికి చెందిన రాజుయాదవ్ కుమార్తె చంద్రకళ డిసెంబర్ 17 నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికై గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గానూ గ్రామ సర్పంచ్ కల్పనావిజయ్ కుమార్‌రెడ్డి, నాయకుడు రంజిత్‌రెడ్డి చంద్రకళను శుక్రవారం ఘనంగా సన్మానించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

జెండాను ఎగురవేసిన డీఐజీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జోగులాంబ జోన్-7 డీఐజీ కార్యాలయంలో శుక్రవారం డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ జెండా ఎగరవేసి సెల్యూట్ చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, జిల్లా పోలీసు అధికారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు, సురేశ్, డీఎస్పీలు, సీఐలు ఉన్నారు.

బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన పీయూ రిజిస్ట్రార్

జడ్చర్లటౌన్, జనవరి26 : జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు సందర్శించారు. యూనివర్సిటీ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ మధుసూదన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణతో కలిసి ఆమె బొటానికల్ గార్డెన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. వివిధ రకాల మొక్కలు, ప్రాముఖ్యత, ఇతర అంశాల గురించి గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్యను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.